క్లుప్తంగా

ఘనంగా బాలికా దినోత్సవం



మాట్లాడుతున్న ఎంఈఓ రహీమ్

కోవూరు: జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా స్థానిక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం విద్యార్థులకు మహిళల రక్షణ చట్టాలు - బాలికలను ఏ విధంగా కాపాడుకోవాలన్న అంశాలపై మండలస్థాయిలో పలు అంశాల్లో పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రహీమ్, ప్రధానోపాధ్యాయుడు ఎస్.నరసింహమూర్తి మాట్లాడుతూ పోస్టల్ ప్రజెంటేషన్‌లో పి.హారిక(కోవూరు), రెండో స్థానం కె.వి.మౌనిక(లేగుంటపాడు), మూడో స్థానం పి.జాహ్నవి(కోవూరు), వ్యాసరచన పోటీల్లో మొదటి స్థానం వి.అనుశ్రీ(ఇనమడుగు), ఎస్.వహీదభాను(ఇనమడుగు), జి.దివ్య(కోవూరు), వక్తృత్వ పోటీల్లో మొదటి స్థానం సీహెచ్ ప్రవీణ(పాటూరు), రెండో స్థానం ఎం.నాగజ్యోతి(కోవూరు), మూడో స్థానం వి.అనుశ్రీ(ఇనమడుగు) సాధించారని తెలిపారు. కార్యక్రమంలో పాటూరు ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ జులిఫికర్ అలీ తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు



ట్రాన్స్‌ఫార్మర్‌ను ప్రారంభించిన దృశ్యం

పొదలకూరు: పట్టణంలోని పద్మావతినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్‌ను శుక్రవారం విద్యుత్ ఉద్యోగులు, స్థానికులతో కలిసి ఉప సర్పంచ్ ఉప సర్పంచ్ వాకాటి శ్రీనివాసులురెడ్డి ప్రారంభించారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చొరవతో పట్టణంలో లో–ఓల్టేజీ సమస్య ఉన్న ప్రాంతాల్లో అదనపు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేయిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు సోమా భాస్కరరావు, నర్ల రత్నారెడ్డి, సోమా రామకృష్ణయ్య, మలిశెట్టి శివప్రసాద్, లైన్‌ఇన్స్‌పెక్టర్ రఘు, లైన్‌మెన్ శ్రీనివాసులు పాల్గొన్నారు.

సోమిరెడ్డి బతుకంతా అబద్ధాలే



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

పొదలకూరు: టీడీపీ నేత సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి బతకంతా అబద్ధాలేనని వైఎస్సార్‌సీపీ నాయకులు ధ్వజమెత్తారు. పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ వద్ద శుక్రవారం సొసైటీ చైర్మన్ గోగిరెడ్డి గోపాల్‌రెడ్డి, మండల సచివాలయ కన్వీనర్ బచ్చల సురేష్‌కుమార్‌రెడ్డి, దేవాంగ కార్పొరేషన్ డైరెక్టర్ కోనం చినబ్రహ్మయ్య, దశకంఠాద్రి శర్మ విలేకరులతో మాట్లాడారు. గతేడాది పెన్నా వరదలు వచ్చి కనుపూరు కాలువ, సూపర్‌పాసేజ్‌లు ధ్వంసమై రైతులు ఇబ్బందులు పడితే సోమిరెడ్డి ఎక్కడ దాక్కున్నాడని మండిపడ్డారు. రైతులు నష్టపోకుండా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి చొరవ చూపి లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీటిని అందించడంతోపాటు యుద్ధప్రాతిపదికన రూ.1.06 కోట్లతో సూపర్‌పాసేజ్ పనులను పూర్తి చేయించి ఆదుకున్నారని గుర్తుచేశారు. సోమిరెడ్డి మంత్రిగా ఉన్న సమయంలో నీరు–చెట్టు పేరుతో రూ.కోట్లాది నిధులు దోచుకుతిన్నారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు పులి సుబ్బారెడ్డి, ఎం.మల్లారెడ్డి, ఉడతా రమేష్, వాకాటి శ్రీనివాసులురెడ్డి, జి.లక్ష్మీకల్యాణి, పి.లచ్చారెడ్డి, వై.పెంచలరెడ్డి, పుకోటి లక్ష్మీనారాయణ, కె.కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సురక్షితమైన ప్రయాణం చేయాలి



కోవూరు: వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితమైన ప్రయాణం చేయాలని ట్రాఫిక్ డీఎస్పీ సుబాన్ సూచించారు. మండలంలోని పడుగుపాడు లారీ యార్డు ఆవరణలో శుక్రవారం జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా రవాణాశాఖ, మెడికవర్ హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో గతేడాది 892 ప్రమాదాలు జరిగాయని, అందులో 373 మంది వరకు మృతిచెందారని, 988 మంది అంగవైకల్యం చెందారని తెలిపారు. వాహనాలు నడిపేటప్పుడు జాగ్రత్తలు పాటించాలన్నారు. జిల్లా ఇన్‌చార్జి డీటీసీఓ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ చిన్నవయస్సు కలిగిన పిల్లలకు, డ్రైవింగ్ లైసెన్సు లేని వారికి వాహనాలు ఇవ్వరాదన్నారు. కార్యక్రమంలో సీఐ కె.రామకృష్ణారెడ్డి, ట్రాఫిక్ సీఐ నాగేశ్వరమ్మ, రవాణా శాఖాధికారులు మురళీమోహన్‌రావు, వైవీ పూర్ణచంద్రరావు, సీహెచ్ రాంబాబు, స్వప్నికరెడ్డి, కార్తీక్, రఘువరన్, జిల్లా లారీ అసోసియేషన్ అధ్యక్షుడు చిన్నారెడ్డి, నారాయణ, కొండస్వామి, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు. వైద్యశిబిరంలో డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ జయరాం, డాక్టర్ పెంచలప్రసాద్ వైద్యసేవలు అందించారు.

అధికారం కోసమే పాకులాట

- ప్రతిపక్షనేత చంద్రబాబుపై మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ధ్వజం



ఇందిరమ్మకాలనీలో సంక్షేమ పథకాల అమలుపై మహిళకు వివరిస్తున్న మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి

ముత్తుకూరు: ప్రతిపక్షనేత చంద్రబాబుకు అధికారం కోసం పాకులాడడం తప్ప మరో ధ్యాస లేదని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ముత్తుకూరు పంచాయతీలోని అరుంధతీయవాడ, ఇందిరమ్మకాలనీ, మసీదు వీధి, కోనేటిమిట్ట, కొత్త ఎస్సీకాలనీ తదితర ప్రాంతాల్లో ఐదో రోజు శుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో మంత్రి పాల్గొని ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఆర్వో ప్లాంటును ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ప్రతిపక్షనేత చంద్రబాబు తనయుడు లోకేష్‌బాబు యువగళం అంటూ వస్తున్నారని, ఆయన గళం వినేందుకు యువకులెవరూ సిద్ధంగా లేరని అన్నారు. తండ్రి, తనయుల ఆరాటమంతా ఓట్ల కోసం, అధికారం కోసమేనని విమర్శించారు. పాలన ఎలా సాగించాలి, ముఖ్యమంత్రిగా ఏ విధంగా పనిచేయాలనేందుకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డినే ప్రత్యక్ష ఉదాహరణ అని, సీఎంగా ఆయన పార్టీలకు అతీతంగా అన్నివర్గాలకు సంక్షేమ పథకాలు అందించడమే ఇందుకు నిదర్శమని పేర్కొన్నారు.

ప్యాకేజీ గల్లంతుపై విచారణ

టీడీపీ పాలనలో మత్స్యకారేతర ప్యాకేజీ నిధులు దుర్వినియోగం అయ్యాయని, దీనిపై సమగ్ర విచారణ జరిపిస్తామని మంత్రి కాకాణి తెలిపారు. ఎన్నికలకు ముందు టీడీపీ నాయకులు మొదటి విడతగా రూ.14,000లు ఇస్తామని హామీ ఇచ్చి, పేదల నుంచి సంతకాలు కూడా తీసుకున్నారని గుర్తుచేశారు. అయితే ఈ నిధులు ఏమయ్యాయనేది అనుమానంగా ఉందన్నారు. దీనికి సంబంధించిన రికార్డులు, లబ్ధిదారుల సంతకాలు కూడా లేకుండా చేశారన్నారు. ఈ నిధులు ఎవరు గల్లంతు చేశారో విచారణలో వెలుగు చూస్తుందన్నారు. ముత్తుకూరుకు వచ్చిన మంత్రి కాకాణిని మైనార్టీ నేత షేక్ జావీద్ గజమాలతో స్వాగతం పలికారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి, ఎంపీపీ గండవరం సుగుణ, సర్పంచ్ బూదూరు లక్ష్మి, ఎంపీటీసీ సభ్యుడు షేక్ నవీద్‌బాషా, నాయకులు కె.లక్ష్మణరెడ్డి, ఈదూరు రామమోహన్‌రెడ్డి, మునుకూరు రవికుమార్‌రెడ్డి, మునుకూరు జనార్దన్‌రెడ్డి, దువ్వూరు చంద్రశేఖర్‌రెడ్డి, సీపారెడ్డి రామమోహన్‌రెడ్డి, ముత్యంగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీల విజేత గంగపట్నం జట్టు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న నాయకులు

ఇందుకూరుపేట: వైఎస్సార్‌సీపీ నాయకుడు దువ్వూరు కల్యాణ్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని మైపాడుపాళెంలో జరిగిన జిల్లాస్థాయి క్రికెట్ పోటీల్లో గంగపట్నం జట్టు విజేతగా నిలిచింది. సంక్రాంతిని పురస్కరించుకొని ఐదు రోజులపాటు నిర్వహించిన ఈ పోటీల్లో 45 జట్లు పాల్గొనగా ఫైనల్ మ్యాచ్ గురువారం రాత్రి జరిగింది. గంగపట్నం జట్టు విజేతగా నిలవగా, ద్వితీయ స్థానంలో నెల్లూరు జట్టు, తృతీయ స్థానంలో గంగపట్నం–2 జట్టు నిలిచాయి. విజేతలకు ఎంపీటీసీ మాజీ సభ్యుడు శ్రీహరికోట ప్రసాద్, మాజీ కాపు పూటుకూరు నాగరాజు నగదు బహుమతులు, జ్ఞాపికలు అందజేసి అభినందించారు.

ఉద్యోగులు సమయపాలన పాటించాలి



రికార్డులు పరిశీలిస్తున్న డీఎల్‌డీఓ కనక దుర్గాభవాని

కొడవలూరు: సచివాలయ ఉద్యోగులు యూనిఫాం విధిగా ధరించడంతోపాటు సమయపాలన పాటించాలని కావలి డీఎల్‌డీఓ ఎస్.కనకదుర్గాభవాని సూచించారు. మండలంలోని మిక్కిలింపేట సచివాలయాన్ని శుక్రవారం ఆమె సందర్శించి ప్రభుత్వ సేవల అమలు తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు ఉదయం 10.30 గంటల లోపు బయోమెట్రిక్ విధిగా వేయాలని, అలాగే వలంటీర్లు వారంలో మూడు రోజులు బయోమెట్రిక్ తప్పనిసరిగా వేసేలా చూడాల్సిన బాధ్యత పంచాయతీ కార్యదర్శులదేనని తెలిపారు. ప్రభుత్వ సర్వీసులను ఎక్కువ మంది సద్వినియోగం చేసుకొనేలా సచివాలయ ఉద్యోగులు కృషి చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వైఎస్సార్ కల్యాణమస్తు పథకం గురించి ప్రజలకు వివరించాలని తెలిపారు. ఆమె వెంట ఈఓపీఆర్డీ వి.నాగరాజు, పంచాయతీ కార్యదర్శి బి.మధు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

వలంటీర్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు



అభ్యర్థిని ఇంటర్వ్యూ చేస్తున్న ఎంపీడీఓ



మనుబోలు: అభ్యర్థులను ఇంటర్వ్యూ చేస్తున్న అధికారులు

కొడవలూరు: వలంటీర్ పోస్టుల భర్తీకి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీఓ పి.సుబ్రహ్మణ్యం శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలోని కమ్మపాళెం, తలమంచి, కొత్తవంగల్లు గ్రామాల్లో ఒక్కో వలంటీర్ పోస్టు ఖాళీగా ఉండగా 10 మంది దరఖాస్తు చేసుకున్నారు. అభ్యర్థులకు ఎంపీడీఓ ఇంటర్వ్యూలు నిర్వహించి ముగ్గురిని ఎంపిక చేశారు.

ఏడు పోస్టులకు ఇంటర్వ్యూలు

మనుబోలు: మండలంలోని పలు గ్రామాల్లో ఖాళీగా ఉన్న వలంటీర్ పోస్టుల భర్తీకి స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. మండలంలో 7 వలంటీర్ పోస్టులు ఖాళీగా ఉండగా ఏడుగురు అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారని అధికారులు తెలిపారు. అభ్యర్థులకు ఎంపీడీఓ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహించారు. కొలనకుదురులో ఒకటి, కొమ్మలపూడిలో–2, జట్లకొండూరులో–3, మనుబోలు–1 పోస్టులకు ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపికైన అభ్యర్థులకు శనివారం నియామక పత్రాలు అందజేస్తామని ఎంపీడీఓ తెలిపారు. 23వ తేదీ నుంచి విధులకు హాజరుకావాలని తెలిపారు. కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ రమణయ్య, ఏఓ రవికుమార్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల పరిశీలన



వివేకానంద పాఠశాలను పరిశీలిస్తున్న సీఐ రామారావు

బుచ్చిరెడ్డిపాళెం: ఈ నెల 22వ తేదీన జరిగే పోలీస్ రాత పరీక్షలకు బుచ్చిరెడ్డిపాళెంలో కేటాయించిన కేంద్రాలను సీఐ రామారావు శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుచ్చిరెడ్డిపాళెంలోని వివేకానంద ఇంగ్లిష్ మీడియం, కృష్ణచైతన్య ఇంగ్లిష్ మీడియం పాఠశాలలను పరీక్ష కేంద్రాలుగా కేటాయించారని తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు ఆయా కేంద్రాలను పరిశీలించామని. వివేకానంద పాఠశాలలో 300 మంది అభ్యర్థులు, కృష్ణచైతన్య పాఠశాలలో 408 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నట్లు తెలిపారు. పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులతోపాటు ఆయా గదుల్లో సీసీ కెమెరాలు ఉన్నాయో లేదో పరిశీలించామని తెలిపారు.

మధ్యాహ్న భోజనం పథకంపై ఆరా



హెచ్‌ఎంతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం: నగర పంచాయతీ బుచ్చిరెడ్డిపాళెం 5వ వార్డులోని ప్రాథమిక పాఠశాలను కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి శుక్రవారం సందర్శించారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనం ఎలా ఉందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆకుకూర బాగుండడం లేదని ఓ విద్యార్థి తెలిపాడు.

అలాగే నిర్వాహకులపై గతంలో కూడా పలు ఆరోపణలు ఉన్నాయని స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన ఆయన హెచ్‌ఎం వై.నాగమణిని పిలిచి మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులను తొలగించాలని తెలిపారు. మరొకరిని నియమించి మంచి భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఆదేశించారు.

మంత్రి కాకాణి పరామర్శ

వెంకటాచలం: మండలంలోని సర్వేపల్లి గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకుడు ఆరుగుంట ప్రభాకర్‌రెడ్డి సోదరుడు పరంధామయ్యరెడ్డి గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి శుక్రవారం సర్వేపల్లికి వెళ్లి పరంధామయ్యరెడ్డి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఆయన వెంట వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి ఉన్నారు.


24న మండల సర్వసభ్య సమావేశం

పొదలకూరు: మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 24వ తేదీ ఉదయం 10.30 గంటలకు ఎంపీపీ కె.సుబ్బరాయుడు అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ టి.నగేష్ కుమారి శుక్రవారం తెలిపారు. మండలంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష నిర్వహిస్తామని, ఎంపీపీ అనుమతితో ఇతర అంశాలపై చర్చించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యురాలు, మండలస్థాయి అధికారులు, పంచాయతీ కార్యదర్శులు హాజరుకావాలని పేర్కొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఇందుకూరుపేట: మండలంలోని గంగపట్నం శ్రీచాముండేశ్వరీదేవి అమ్మవారి నూతన క్యాలెండర్‌ను శుక్రవారం ఆ ఆలయ ఆవరణలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి కొత్తూరు శ్రీలలితా మహేశ్వరి ఆశ్రమ పీఠాధిపతి రామాయణం మహేష్‌స్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ శ్రీహరికోట జయలక్ష్మి, ఎస్పైస్ చల్లా వాసు, దాత జె.ఫణీంద్రరెడ్డి, కొండూరు సుధాకర్‌రెడ్డి, దండిగుంట ఫణీంద్రనాయుడు, దుగ్గా శంకర్‌రెడ్డి, ఈఓ శాంతయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు



మాట్లాడుతున్న ఎంపీడీఓ సుస్మిత

వెంకటాచలం: గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం అన్ని చర్యలు చేపడుతుందని ఎంపీడీఓ సుస్మిత పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండలం సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ సుస్మిత మాట్లాడుతూ గ్రామాల్లోని సమస్యలను ప్రజలు తెలియజేసిన వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు. 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి గ్రామాల్లో పర్యటించిన సందర్భంలో మంత్రి దృష్టికి వచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిస్తున్నామని తెలిపారు. సమావేశంలో ఎంపీపీ మందా కవిత, వైస్ ఎంపీపీ కనుపూరు కోదండరామిరెడ్డి, జెడ్పీటీసీ సభ్యుడు పోట్లూరు సుబ్రహ్మణ్యం, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు

కొడవలూరు: జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా కొడవలూరులోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు మండలస్థాయి వ్యాసరచన, వక్తృత్వం, పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో మూడు విభాగాల్లోనూ గండవరం జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు విజేతలుగా నిలిచారు. వ్యాసరచన పోటీల్లో 9వ తరగతి విద్యార్థిని జి.లక్ష్మీసుప్రియ, పోస్టర్ ప్రజెంటేషన్‌లో టి.సంజన, వక్తృత్వం పోటీల్లో వి.కృష్ణతేజ విజేతలుగా నిలిచారు. విజేతలకు ఎంఈఓ జి.వసంతకుమారి బహుమతులు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు ఇందిరాదేవి, జి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గడప గడపలో సంతోషం



మహిళకు సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

- కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి



పొదుపు సంఘాల మహిళలకు రుణాల చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి

బుచ్చిరెడ్డిపాళెం: 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లిన సమయంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై అన్నివర్గాల ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి పేర్కొన్నారు. బుచ్చిరెడ్డిపాళెంలోని 5వ వార్డులో శుక్రవారం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలికి గాయమైనప్పటికీ ఎమ్మెల్యే ప్రతి ఇంటికి వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. అమ్మా.. ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ ఇప్పటివరకు కోవూరు నియోజకవర్గంలోని 5 మండలాల్లో 48 సచివాలయాల పరిధిలో ఇప్పటివరకు 54,112 ఇళ్లను సందర్శించి ప్రజలతో మమేకమైనట్లు తెలిపారు.

బ్యాంక్ చైర్మన్‌గా సీతారామిరెడ్డి

బుచ్చి కోఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్‌గా మేనకూరు సీతారామిరెడ్డినే ఉంటారని, ఆయనను తొలగిస్తున్నట్లు వస్తున్న వదంతులు అవాస్తవమని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ట్రస్ట్ ద్వారా చేయూత

బుచ్చిరెడ్డిపాళేనికి చెందిన వలంటీర్ సీహెచ్ రమాదేవి భర్త మృతిచెందడంతో వారి పిల్లలైన తేజశ్రీ, మహిశ్రీలకు నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ట్రస్ట్ ద్వారా కోవూరు ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డి చెరో రూ.20 వేల చొప్పున వవ్వేరు కోఆపరేటివ్ బ్యాంక్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి ఆ పత్రాలను చిన్నారులకు అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ నరసింహరావు, తహసీల్దార్ పద్మజ, నాయకులు అల్లాభక్షు, చిన్న అల్లాభక్షు, డాక్టర్ అల్లాభక్షు, కొడూరు మధుసూదన్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, విల్సన్, ప్రవల్లిక, కౌన్సిలర్లు చీర్ల ప్రసాద్, పుట్టా లక్ష్మీకాంతమ్మ, నాగరాజు, ప్రత్యూష, రహమత్, షకీల, శివకుమార్‌రెడ్డి, మల్లారెడ్డి, యనాదిరెడ్డి, సత్యనారాయణ, జయంతి, శ్రీదేవి, అనంతమ్మ పాల్గొన్నారు.

చంద్రబాబు పంపే సూట్‌కేస్‌ల కోసం పవన్ ఎదురుచూపులు

ప్రతిపక్షనేత చంద్రబాబు పంపే సూట్‌కేస్‌ల కోసంగా ఆయన దత్తపుత్రుడు పవన్‌కల్యాణ్ ఎదురు చూస్తుంటారని ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి దుయ్యబట్టారు. 5వ వార్డుకు చెందిన 10 పొదుపు సంఘాల మహిళలకు బ్యాంక్ లింకేజ్ కింద మంజూరైన రూ.1.19 కోట్ల రుణాల చెక్కును ఎమ్మెల్యే చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ సూట్‌కేస్‌లకు అమ్ముడుపోయే పవన్‌కల్యాణ్, చంద్రబాబు నుంచి సూట్‌కేస్ అందగానే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డిని విమర్శించడం ప్రారంభిస్తారని తెలిపారు. చంద్రబాబు, పవన్ ఎన్ని అసత్య ప్రచారాలు, అర్థరహిత విమర్శలు చేసినప్పటికీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజలు ఆశీస్సులు మెండుగా ఉన్నాయని తెలిపారు. గతంలో చంద్రబాబు మోసపూరిత వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి ప్రజలకు చేసింది శూన్యమని గుర్తుచేశారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఆదర్శంగా నిలవడంతో ఇతర రాష్ట్రాల ముఖ్యమంత్రులు కూడా ఆయా రాష్ట్రాల్లో మన పథకాలను అమలు చేసేందుకు చర్యలు తీసుకున్నారని తెలిపారు. కార్యక్రమంలో డీసీఎమ్మెస్ చైర్మన్ వీరి చలపతిరావు, నగర పంచాయతీ చైర్‌పర్సన్ మోర్ల సుప్రజ, వైస్ చైర్మన్లు షాహుల్, లలితారెడ్డి, నాయకులు పుట్టా సుబ్రహ్మణ్యంనాయుడు, మోర్ల మురళి, వైఎస్సార్‌సీపీ పట్టణ, మండల కన్వీనర్లు టంగుటూరు మల్లికార్జున్‌రెడ్డి, చెర్లో సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

ఆడ పిల్లలను తప్పక చదివించాలి

- పెళ్లిళ్లు చేస్తే బాధ్యత తీరుతుందన్న ధోరణి విడనాడాలి
- మహిళా సంఘాలకు ట్రైనీ కలెక్టర్ జి.విద్యాధరి సూచన



మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ విద్యాధరి

కొడవలూరు: పిల్లలందర్నీ చదివించాలని, ప్రధానంగా ఆడ పిల్లలను తప్పక చదివించాలని ట్రైనీ కలెక్టర్ జి.విద్యాధరి సూచించారు. కొడవలూరులోని వైఎస్సార్ క్రాంతిపథం కార్యాలయంలో శుక్రవారం జరిగిన స్వయం సహాయక సంఘాల మండలస్థాయి సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆడ పిల్లలకు పెళ్లి చేస్తే బాధ్యత తీరుతుందన్న ధోరణి ఇప్పటికీ చాలా మందిలో ఉందన్నారు. ఈ అనాగరిక ధోరణి నుంచి తల్లిదండ్రులంతా బయటకురావాలని సూచించారు. జగనన్న తోడు, వైఎస్సార్ చేయూత, జగనన్న పాల వెల్లువ తదితర పథకాలను సద్వినియోగం చేసుకొని ఎలా జీవనోపాధి పొందుతున్నారో స్వయం సహాయక సంఘాల సభ్యులను అడిగి తెలుసుకున్నారు. 'జగనన్న తోడు' పథకంతో చిరు వ్యాపారాలు, వైఎస్సార్ చేయూతతో చిల్లర దుకాణాలు, పొట్టేళ్ల పెంపకం, పాడి పశువులతో పాల వ్యాపారం చేసి జీవనోపాధి పొందుతున్నట్లు మహిళలు ట్రైనీ కలెక్టర్‌కు వివరించారు. కొత్తగా వంట నూనెల వ్యాపారం స్వయం సహాయక సంఘాల ద్వారా చేసి లాభపడేలా కలెక్టర్ ప్రణాళిక రూపకల్పన చేశారని, దానిని సద్వినియోగం చేసుకొని జీవనోపాధి మెరుగుపరచుకోవాలని సూచించారు. సమావేశంలో డీపీఎం బి.కామాక్షి, ఏపీఎం ఎస్.రుక్మిణి, సంఘమిత్ర అధ్యక్షురాలు కోటేశ్వరమ్మ, సీసీలు ఉదయ్, మమత, శ్రీదేవి, శోభ, సుకన్య, వీఓఏలు, సంఘమిత్ర పదాధికారులు, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

ఖాతాదారులకు ఏపీజీబీ మెరుగైన సేవలు

- జిల్లాలో 99 శాఖల్లో రూ.6,200 కోట్ల టర్నోవర్
- ఏపీజీబీ చైర్మన్ రాకేష్‌కాస్యప్



మాట్లాడుతున్న ఏపీజీబీ చైర్మన్ రాకేష్‌కాస్యప్

కోవూరు: దేశంలోనే గ్రామీణ బ్యాంక్‌ల్లో ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడంలో ఏపీజీబీ మొదటి స్థానంలో ఉండడం తమకెంతో ఆనందంగా ఉందని ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్ చైర్మన్ రాకేష్‌కాస్యప్ అన్నారు. కోవూరు మండలం వేగూరు ఏపీజీబీ బ్యాంక్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఖాతాదారులకు నాణ్యమైన సేవలు అందించేందుకు తాము ఎల్లప్పుడు సంసిద్ధంగా ఉంటామన్నారు. ఏపీజీబీ ఆర్‌ఎం శైలేంద్రనాథ్ మాట్లాడుతూ జిల్లాలో 99 బ్రాంచ్‌ల పరిధిలో రూ.6,200 కోట్లు టర్నోవర్ జరుగుతుందన్నారు. ముఖ్యంగా పొదుపు సంఘాల సభ్యులు, రైతులు పరిశ్రమల నిర్వాహకులు, మహిళలకు మా బ్యాంక్ ప్రత్యేకంగా సేవలు అందిస్తుందన్నారు. 2006లో వేగూరులో పినాకిని గ్రామీణ బ్యాంక్ ఉండేదని కాలక్రమేణ కెనరా బ్యాంక్‌లో విలీనం కావడంతో ప్రస్తుతం ఏపీజీబీ బ్యాంక్‌గా రూపాంతరం చెందిందన్నారు. ఒక వేగూరు బ్రాంచ్‌లోనే 200 పొదుపు సంఘాలు ఉండగా అందులో 2 వేల మంది మహిళలు ఉన్నారన్నారు. ఒక్క వేగూరు బ్రాంచ్‌లోనే రూ.40 కోట్లు లావాదేవీలు జరుగుతున్నాయన్నారు. అన్ని బ్యాంక్‌ల కంటే ఏపీజీబీలోనే వడ్డీలు ఇస్తున్నామన్నారు. ప్రస్తుతం ఇండియాలో ఎక్కడ ఉన్న బ్రాంచ్ పరిధిలో అడ్రస్ ఉంటే ఇంట్లో కూర్చొని బ్యాంకు ఖాతాను ప్రారంభించవచ్చన్నారు. అనంతరం రైతులకు రుణాలు పత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ మదన్‌మోహన్ రెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ భార్గవ్, సిబ్బంది ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

లారీని ఢీకొన్న కళాశాల బస్సు



దెబ్బతిన్న కళాశాల బస్సు ముందుభాగం

మనుబోలు: జాతీయ రహదారిపై మనుబోలు క్రాస్‌రోడ్డు వద్ద శుక్రవారం విద్యానగర్‌కు చెందిన ప్రైవేట్ కళాశాల బస్సు లారీ వెనక భాగంలో ఢీకొంది. అయితే విద్యార్థులెవరికీ ఎలాంటి ప్రమాదం జరగలేదు. హైవేపై ముందు వెళుతున్న లారీ మనుబోలు క్రాస్‌రోడ్డు వద్ద ఉన్నట్లుండి నిదానించడంతో వెనకే వస్తున్న ప్రైవేట్ కళాశాల బస్సు లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో బస్సు ముందు భాగం దెబ్బతింది. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.